దూసుకుంటూ వచ్చి స్టాపుకు బారెడు దూరంలో ఆగిన బస్సు వైపు మహా ప్రవాహం లాగా పరు గెత్తారు జనం. 'క్యూలో రండ'ని కండక్టరు పెద్దగా కేకలు పెడుతున్నా వినిపించుకోకుండా, ఇద్దరుకూడా సరిగా పట్టని ద్వారం గుండా నలుగురు ఎక్కా లని ప్రయత్నిస్తూ, ఎవరూ లోనికి వెళ్ళలేక సతమత మౌతూ తొక్కిస లాడుతున్నారు.

"ఆఫీసులో చచ్చేంత చాకిరీ చేసి వచ్చింది చాలక ఒళ్ళు హూనమయ్యేలా ఈ దారుణ యుద్ధం ఒకటి ఇక్కడ..." విసుక్కుంటూనే జన ప్రవాహంలోబాటు కలిసిపోయి తానూ బస్సెక్కే ప్రయ త్నంలో పడ్డాడు భారవి.

కండక్టర్ విజిల్ వేశాడు. బయటి జనంతో సందడింత ఎక్కువైంది. వ్యర్థప్రయత్నం అవసరం లేకుండానే ఆ తోపుడులో బస్సులోనికి వచ్చి పడ్డాడు భారవి. అప్పటికే బస్సు ఒక్క ఊపులో కదిలి ముందుకు సాగటంతో పట్టు నిలవక శూలి ముందుకు ఒరిగాడు. ఎవరో పడిపోకుండా పట్టుకున్నారు. జేబులోని పర్సు మాత్రం కింద పడి ఆడవారి సీట్ల వైపు జారిపోయింది. పోయి పోయి ముందు సీటులో తెల్ల చీర కట్టుకుని కూర్చుని ఉన్న ఒకామె కాలి ముందు ఆగింది. 'హరి, భగవాన్!' అనుకుని, జనాన్ని చీల్చుకుంటూ ఆమె వైపుకు నడిచాడు. ఆమె వెనక నిలబడి, "మేడం! మీ కాలి ముందు పడి ఉన్న పర్సు తీసివ్వగలరా, దయచేసి?" అన్నాడు, వినయంగా గొంతు పెగల్చుకుని. తాను బస్సెక్కినా దుర్ముహూర్తాన్ని, తనకీ సంకట స్థితిని తెచ్చి పెట్టిన విధినీ మనసులోనే తిట్టుకున్నాడు.

కాలికి ఏదో తగిలినట్లు తోచింది కాబోలు, అప్పటికే ముందుకు వంగి పర్సు చేతిలోనికి తీసుకున్న ఆమె అతని మాటలు విని వెనుదిరిగి చూసింది. అంతే!

మెరుపు తాకినట్లు ప్రూన్పడి పోయారు ఇద్దరూ.

"వసూ! నువ్వా!" అన్నా డతను నివ్వెర పోతూ.

ఆమె కళ్ళు వాల్చుకుంది.

"ఈ ఊరికి ఎప్పు డొచ్చావు? ఏం చేస్తున్నా విక్కడ?" సంభ్రమంగా అడిగాడు.

"ట్రాన్స్‌ఫరయింది. పది రోజుల క్రిందట. . ." ఆమె ఇబ్బందిగా నాలుగు వైపులా చూసింది. అప్పటికే ఆసక్తిగా నిరీక్షిస్తూ గమనిస్తున్నాయి కొన్ని జతల కళ్ళు. అతను కొద్దిగా తెప్పరిల్లి, "నెక్స్ట్ స్టాపులో దిగుతావా? దిగిరావూ!" అన్నాడు అభ్యర్థనగా.

"లేటయి పోతుంది. ఆదివారం సిస్టాను, రేపు మా ఇంటికి రా . . ."

"ఎక్కడుంటున్నావు?"

"గాంధీనగర్."

"రేపటి దాకా ఎందుకు? ఈ రోజే వస్తాను" అనబోయి తమాయించు కున్నాడు భారవి. "సరే, ఇవ్వు" అన్నాడు.

ఆమె పర్సులోంచి కాగితమూ, కలమూ బయటికి తీసి ఆ కదులుతున్న బస్సు కుదుపుల లోనే నాలుగు లైన్లు రాసి ఇచ్చింది. అందుకుని పర్సుతో బాటు భద్రంగా జేబులో పెట్టు కున్నాడు. తాను బస్సెక్కిన సుముహూ ర్తాన్ని మనసులోనే అభినందించు కున్నాడు. పదేళ్ళ తరవాత వసును చూసిన ఆనందం, సంభ్రమం, కుతూ హలం ఒక్క సారిగా మనసులో చేరి గంతులు వేస్తున్నాయి.

"సార్! ముందుకు జరగండి." కండక్టర్ హెచ్చరికతో ముందుకు నడవక తప్పలేదు. మధ్యలో నడుస్తున్న జనం కదలికలో అప్పుడప్పుడూ వసుమతి ముఖం కనిపిస్తూంటే తదేకంగా ఆమెనే చూడసాగాడు.

## మైలవరపు వసుంధర

నిర్వికారంగా కిటికీలో నుండి బయటికి చూస్తూ ఉంది వసుమతి.

* * *

తాళం తీసి గదిలోకి అడుగు పెట్టింది వసుమతి. హాండ్ బాగ్ టేబిల్ మీద పడేసి, చీరైనా మార్చుకోకుండానే మంచం మీద వాలింది.

పదేళ్ళ పాటు ఆమె జీవితాన్ని ఆవరించి ఉన్న స్తబ్దత కోనేట్లో రాయి విసిరినట్లు ఈ రోజు భారవిని చూడ డంతో చెదిరి పోయింది. మెదడులో లెక్కలేనన్ని ఆలోచనా తరంగాలు, బయలుదేరాయి. వాటికి కేంద్రస్థానం గతం.

ఇంటి కప్పు వైపు చూస్తూ, తనకు అలవాటయిన కాలక్షేపం గతాన్ని నెమరు వేసుకోవటంతో మునిగి పోయింది.

అయినా పదేళ్ళ మధ్య వయసులో, ... అప్పు ... రోజుల్లో, ... భారవి. ఏ ఆట ఎవరితో ఆడినా—'అమ్మా నాన్నా' ఆటలో మాత్రం వాళ్ళిద్దరే జట్టు.

తను వాళ్ళగా ఉండాలని పేచీ పెట్టింది ఒకసారి.

"నేను ఒప్పుకు వెళతాను. నువ్వు వంట చెయ్యి" అని ఆదేశించింది.

"ఎలా చెయ్యకూడదు" అన్నాడు రెండేళ్ళు పెద్దవాడైన భారవి.

"ఏం? ఎందుకు చెయ్యకూడదు?"

"నీ కేం తెలియదు. అబ్బాయిలు అమ్మలు కారు. అమ్మాయిలు నాన్నలు కారు" అని పరమ రహస్యం బోధించాడు. వసుమతికి ... పచ్చింది.

"నీకేమీ తెలియదు. ... నీ కేం తెలుస్తుంది నాన్న గురించి?" అని అడిగేసింది.

ఆ మాటలను చిన్నబుచ్చుకుని ఎంతో బాధ పడ్డాడు.

వసుమతికూడా ఆ తరవాత బాధ పడింది—అంత మాట అనేసినందుకు.

"ఎప్పుడూ అలా అను, రవీ బాధ పడకుంటే ఇక నీ మీదన నువ్వే ఎప్పుడూ నాన్నగా ఉండువు గాని" అని ఓదార్చింది.

అప్పుడప్పుడూ చిట్టి చిట్టి తగాదాలు వేసుకున్నా, వెంటనే ఎవరో ఒకరు రాజీకి వచ్చేసేవారు. పెద్దవాడిన తరవాత ... కలవటం మరింత ... ఉండేది ఇద్దరికీ. పెద్దయిన తరవాత ... బాధ్యత ... ఉండేది. ... ప్రపంచంలో ... చింతా లేకుండా ... ఇద్దరికీ. . .

* * *

"ద ఎదిగే వేళ్ళ మధ్య వయస్సు"... ఊహ అప్పుడే తెలుస్తున్న రోజుల్లో ... స్వేచ్ఛకు ఆంక్ష విధించ బడింది.

"ఆడుకునేందుకు రోజూ రావటం లేదేం, వసూ?"

"అమ్మ వద్దంది, రవీ! నేను ఇంట్లో సాయం చేయాలిట."


"పోనీ ఎప్పుడైనా ఇంటికి వస్తావా? కబుర్లు చెప్పుకుందాం."


"అలాగే. . ."

ఇంట్లోని పరిస్థితులు అవగాహన చేసుకుంటూంది అప్పుడప్పుడే.

'అమ్మకూ, నాన్నకూ ఒకళ్ళ మీద ఒకళ్ళకి ఇష్టం లేదు. ఇద్దరికీ పిల్ల లంటే ఇష్టం లేదు' అని గ్రహించింది.

రామమూర్తికి పేకాట, తాగుడు





"అమ్మా! నీకు దణ్ణం పెడతాను. అన్నలా అనకమ్మా! ఇక విూదట భారవిని కలుసుకోను."

"ఏదీ—నా విూద ఒట్టేసి చెప్పు!"

• • •

"తనచేతో ఆమా ఆటమూతినిపించి, పెద్దచేసి, చిరకు మేక పిల్లను కసాయి వాడ కత్తికి బలి చేసినట్లు చేశావు, వసూ! ఎందుకు చేశా విలా?"

"అమ్మ ఆత్మహత్య చేసుకుంటే ఆ పాప భారం భరించగలమా, రవీ?"

"ఇప్పుడు, పట్టి బెదిరింపులు. ఎలా నమ్మావు?"

"అమ్మ సంగతి నీకు తెలియదు."

"మనం ఇప్పుడు విడిపోవడం అనేది ఎంత అసహ్యంగా, అసహజంగా ఉంటుందో ఆలోచించావా? ఒకర్నొకరు మరిచిపోవటం సంభవమేనా? మనస్నేహం దేవతలు ప్రసాదించిన వరం అనుకున్నాను. అది ఈ నాడు ఇంత దుస్థితి పాలవు తుందని అనుకోలేక పోయాను."

"ఎన్నెన్ని మాటలు అన్నా పడతాను, రవీ! నేను చేసింది నేరమే. కాని, చేయక తప్పలేదు."

"ఎదిరించలేనేమో కిందా నమయం ఉంది, వసూ! మన ప్రేమ ఇంతటితో ముగిసిపోతే మనిద్దరం 'పాల్స్' కింద లెక్క. ఏదో ధోరణిలో మీ అమ్మ అన్న మాటలను పట్టుకుని. . ."

అమ్మ విూద ప్రమాణం చేశాను, రవీ!"

"ఏమని?"

"నిన్ను మళ్ళీ కలుసుకోనని."

"మంచి పని చేశావు." విరక్తిగా నవ్వాడు భారవి. "నీ నిర్ణయానికి తిరుగు లేదా?"

తల అడ్డంగా తిప్పింది.

"సరే. మంచిది, వసూ! నీ ప్రమాణం నిలబెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాను."

భారవి కాలేజీ ఉద్యోగానికి రాజీనామా చేసి, తల్లితో సహా మరో ఊరు వెళ్ళి పోయినట్లు విన్నది వసుమతి.

• • •

పదేళ్ళ కిందట వసుమతి జీవితం నుండి ఆ విధంగా నిష్క్రమించిన భారవి మళ్ళీ ఇప్పుడు ఉన్నట్లు సంఘటన ద్వారా ఆమె జీవితంలో ప్రవేశించాడు.

కాలింగ్ బెల్ మోగగానే లేచి వెళ్ళి తలుపు తీసింది వసుమతి.

"వసూ!"

"లోపలికి రా. గుమ్మం లోనే నిలబడి పోయావేం?"

లోనికి వచ్చాడు భారవి.

"బాగున్నావా, వసూ!"

"ఊఁ. . . కూర్చో."

సోఫాలో కూర్చున్నాడు. అతని కెదురుగా వచ్చి కూర్చుంది.

"అబ్బ! పదేళ్ళయింది కదూ నిన్ను చూసి! కొంచెంకూడా మారలేదు, వసూ, నువ్వు!"

"ఊఁ"

"ఊఁ"

"చెప్పు. ఎలా ఉన్నావు?"

"బాగానే. . ."

నిన్ను "నిన్ను మళ్ళీ చూస్తా ననుకోలేదు. చాలా మంచి రోజు. కదూ!"

"ఊఁ"

"ఏదైనా మాట్లాడు, వసూ!"

"ఏం మాట్లాడను?"

"ఏదో ఒకటి. నేను వచ్చేసిన తరవాత ఎలా ఫీలయావు, ఏం జరిగింది, ఇన్నాళ్ళూ ఏం చేశావు?"

"తరవాత చెబుతానులే. ముందు నీ సంగతులు చెప్పు."

లోనికి వెళ్ళి కాఫీ పట్టుకుని వచ్చింది.

"అక్కడి నుండి వచ్చాక కొన్నాళ్ళ పాటు పిచ్చెక్కినట్లయి పోయింది. జీవితం విూద విరక్తిగా అనిపించింది. ధ్యాస మరల్చుకొమ్మనీ, పెళ్ళి చేసుకోమనీ అమ్మ సూచించింది. నీ స్థానంలో మరొకర్ని ఊహించ లేకపోయాను. నా ఉద్దేశ్యం గ్రహించిందేమో మళ్ళీ ఆ ప్రస్తావన తేలేదు అమ్మ. లోకల్ గా ఒక కంపెనీలో మంచి ఉద్యోగం దొరికింది. నువ్వెప్పుడైనా కనిపిస్తా వనే ఆశ కొనను పట్టుకుని జీవిస్తున్నాను."

"అమ్మ?"

"ప్రస్తుతం తీర్థయాత్రలకుకు వెళ్ళింది. రెండు మూడు రోజుల్లో రావచ్చు."

"ఊఁ" సో ఫాలో వెనక్కు వాలింది.

"నీ సంగతులు చెప్పు, వసూ!"

"చాలా బోరుగా ఉంటాయి, విన గలవా?"

"వింటాను, వసూ!"

"నువ్వు వెళ్ళిన తరవాత రెండు నెలల కనుకుంటాను అమ్మ ఈసంబంధం చూసింది. . ." కనులు మూసుకుని మెల్లగా చెప్ప నారంభించింది.

"నీకు పెళ్ళయిందా? !" ఇంత సేపూ ఆ ఆలోచనే తనకు రానందుకు ఆశ్చర్యపోతూ అడిగాడు.

"చెబుతాను, విను." అడ్డు పెట్ట వద్దన్నట్టుగా చూసింది. కొద్ది క్షణా లాగి కొనసాగించింది. "అతనికి చదువూ, సంస్కారమూ, గుణమూ, రూపమూ, ధనమూ అనే అంటుడింటిలో ఆయిదవది మాత్రమే ఉంది. అది చాలని అమ్మ తృప్తి పడింది కాని 'అడివి మనిషి' లాంటి అతణ్ణి చూశాక డబ్బు కన్నముఖ్య మైనవి ఎన్నో ఉన్నాయని స్పష్టంగా తెలిసి వచ్చింది నాకు."

"అతణ్ణి చేసుకోనని తెగేసి చెప్పేశాను. ఇంట్లో వారం రోజుల పాటు హోరా హోరీగా యుద్ధం జరిగింది. 'ఏట్లో దూకుతాను'ని మళ్ళీ బెదిరించింది అమ్మ. నువ్వు చెప్పిన మాటలు గుర్తు వచ్చాయి. దూకితే దూకమన్నాను."

" 'నీకు తల్లి విూద ప్రేమ లేదు' అని నిందించింది.

నాన్న ఉద్యోగం పోయింది. ఎప్పటి తాగుడు వల్ల ఉపిరితిత్తులు దెబ్బ తిని మంచాన పడ్డారు. మందులకూ, ఇంటి ఖర్చులకూ నా జీతం చాలీ చాలకుండా ఉండేది. హరి గ్రాడ్యుయేషన్ ముగిసింది. ఆరాగా చేతి కంది వస్తాడని అనుకున్నం దగా, 'ఈ సంసారం భరించడం నా వల్ల కాదని ఖచ్చితంగా చెప్పేసి అసాం వెళ్ళిపోయాడు ఉద్యోగం చూసుకుని. అక్కడే పెళ్ళి చేసుకుని స్థిర పడ్డాడని వినికిడి.

సుశీల పెళ్ళి అయింది రెండేళ్ళ కిందటే. అతను ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకున్నారు. ఒక పిల్లవాడు దానికి.

సుగుణ, అరుణ, కమల మిగిలారు. చదువుకుంటున్నారు బెజవాడలో.

అమ్మలో అసంతృప్తి పెరిగి పోయింది రోజు రోజుకీ. ప్రతి రోజూ తనకూ నాకూ ఏదో ఒక విషయం విూద ఘర్షణ జరిగేది. ఒక చోట ఉంటూ పోట్లాడుకునే కన్నా విడిగా ఉండటం మేలనిపించి ట్రాన్స్‌ఫర్‌కి అప్లై చేసి ఇలా వచ్చేశాను. . ."

కొద్దిసేపు మౌనంగా ఉండిపోయాడు భారవి.

"స్వంత తల్లి తను కన్న బిడ్డల మధ్యనే ఇంత పక్షపాతం చూపుతుందని ఇన్నాళ్ళూ నాకు తెలియదు. నీ భవిష్యత్తు గురించి ఏమీ ఆలోచించేది కాదా విూ అమ్మ?"

"ఆలోచించడానికే భయం అమ్మకు. నేను పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే ఇంటికి డబ్బెవ రిస్తారు?"

"హారిబుల్! ఆ తత్త్వం తెలిసీ ఎలా సహించ గలిగావు?"

"అదొక సైకాలజికల్ కేస్. ఒక్కరు తల్లి లేదు. సవతి తల్లి పెంపకంలో తను పడిన బాధలన్నీ గుప్తంగా పేరుకుని పోయి సబ్ కాన్షస్ మైండ్ విూద బలంగా పని చేశాయి. పెళ్ళయిన తరవాత భర్త ఆదరణ దొరికితే ఎలా ఉండేదో? నాన్న పట్టించుకోని మనిషి కావటంతో తనలో అణిచి ఉంచిన అసంతృప్తి నా విూద అన్యాయంగా పెకి వచ్చింది. నేను బాగా చదివి ఫస్టు మార్కులు తెచ్చుకున్నా, పెళ్ళి చేసుకుని స్థిరపడతా

నన్నా సహించలేక పోయింది. . . నాలో తనకి తల్లిని చూసుకోలేక పోయింది . . ."

"నీ పైనే ఎందుకు . . . ? హరి విూద కాని, ఆ తరువాత పిల్ల విూద కాని ఎందుకు . . . ?"

"ఆ తరవాత పిల్లలు . . . కొద్దిగా . . . కాని, ఆ . . . అమ్మ విస్మయం. మొత్తం స్త్రీ జాతిని, అబల స్త్రీత్వాన్నికూడా అసహ్యించుకునేది. నాలో కనబడుతున్న స్త్రీత్వాన్ని . . . భరించ లేకపోయేది. అర్థం . . . టక్కున సేపు నిలబడ్డా నన్న కోపంలో నా జట్టు కత్తిరించేసింది ఒకసారి. . ."

"చాలు, వసూ! ఇక చెప్పకు."

"మరొకసారి. . ."

". . . నీకు బాధ . . . క్షమించు, వసూ! జరిగినదంతా పీడ కల లాగా మరిచిపోదాం. . . ప్రారంభిద్దాం. . ."

"ఏమిటి, రవీ, నువ్వనేది?"

"ఒకప్పుడు అనుకున్నవే గదా, వసూ? అప్పుడు నువ్వూ ఒప్పుకున్నావు."

"అప్పటికీ, ఇప్పటికీ మధ్య ఎన్నో జరిగాయి. . ."

"అన్నీ మరిచిపొమ్మనే కదా అంటు న్నాను."

"అదంత తేలిక కాదు. అమ్మ నెత్తురు నా లోనూ పారుతూంది. ఆ తత్త్వం నాకూ అంటుకుంది."

"విూ అమ్మకు భర్త ఆదరణ కర వైంది. నీకు నా అభిమానం తోడుం టుంది."

"ఒకరి ఆదరణా, అభిమానమూ ఆశించే స్థితి దాటిపోయాను నేను."

"అదంతా . . ."

"ఇంటికి వెళ్ళితే మా వాళ్ళను ఎలా ట్రీట్ చేస్తావో ఒకసారి . . . . . . నువ్వే . . . . . . అన్నా . . . లేదిప్పుడు నాకు. . ."

"భౌతిక దారిద్ర్యం కన్నా మానసిక దారిద్ర్యం హీనమైనది, వసూ! తెలిసి . . . ఎంత లోతుగా దిగజారి పోయావు?"

"పరిస్థితులు మనుషుల్ని మారుస్తాయి, రవీ."

"పరిస్థితులను గురించి మాట్లాడు . . . అమ్మను గురించి చెప్పాలి నీకు. . . భర్త పోయాడు, అప్పటికే రెండు నెలల పసివు గర్భంలో."

ఆత్మీయులు, 'నా' అన్నవాళ్ళు ఎవరూ లేరు. ఊహించుకో, వసూ, ఆ పరిస్థితి ఎలా ఉంటుందో? అమ్మ ఏమీ చదువు కోనుకూడా లేదు.

"నేను పుట్టిన తరవాత ఒక ఎలిమెంటరీ స్కూల్లో ఆయాగా చేరింది. బొద్దుగా ఉన్న నన్ను పెంపుడిస్తే తీసుకుంటా మన్నారట ఎవరో ధన వంతులు. 'ప్రేమ గల తల్లి కన్న డబ్బు మిన్న కాదు. నాకూ వాడే సర్వస్వం' అన్నాదట. ఆ నిబ్బరం ఎక్కడి నుండి వచ్చిం దంటావు? ఏ పరిస్థితులు కారణం?

ఒంటరి ఆడవాళ్ళ్ని బలహీనగా చూసే మహానుభావులు ఉంటారు కొంతమంది. పని ఉందని పిలిపించి చేయి పట్టు కున్నాడట స్కూలు ట్రస్టీ మెంబర్ అయిన ఒక కామాంధుడు. ఆ సమయంలో అమ్మ ఏం చేసిందో తెలుసా?

భయపడి పారిపోలేదు: అతణ్ని తిట్టి పొయ్యలేదు.

'మగవాడితో నా కొడుకు తప్ప నాకు మరెవరూ కనిపించరు, బాబూ! కామానికి శరీరంతోబాటు మనస్సూ ప్రధానమే. కాదంటావా, కట్టె లాంటి ఈ శరీరంతో ఏ ఆనందం అనుభవిస్తావో అనుభవించు. పర స్త్రీలో తల్లిని చూడ లేని నీ దౌర్భాగ్యానికి నీ తల్లితో బాటు నేనూ విలపిస్తాను' అన్నదట సాత్వికంగా. ఇంతకూ అప్పుడు అమ్మ వయస్సెంతో తెలుసా? ఇరవై!

తన కన్నా చిన్నదైనా, 'అమ్మా' అనే పిలిచే వాడట. ఆ తరవాత అమ్మను. ఈ సంఘటన ఆ తరవాత అతని జీవితాన్నే మార్చి వేసిందని నాకు చెప్పాడు. ఇప్పుడే మంటావు మరి?"

"ఏమంటాను, రవీ? అటువంటి తల్లికి పుట్టినందుకూ, ఆమె పెంపకంలో పెరిగినందుకూ అదృష్ట వంతుడ వంటాను. కాని, నా జీవితంతో నీ జీవితాన్ని ముడి వేసుకుని, నీ అదృష్టాన్ని పరీక్షకు మాత్రం పెట్ట వద్దంటాను. . ."

"ఇంత మొండిగా మాట్లాడతా వను కోలేదు, వసూ!"

"ఏదో ఒక పెళ్ళి చేసుకుని, పిల్లల్ని కని, వాళ్ళను తిడుతూ, కోపం వచ్చినప్పుడ 'ఏట్లో పడతా'నని బెదిరిస్తూ జీవించ లేను, రవీ!"

"అలా జరగదు, వసూ!"

"ప్లీజ్! ఇక ఈ ప్రసక్తి వదిలెయ్!"

కందగడ్డలా ఎర్రబడింది భారవి ముఖం.

"ఇదే నీ నిర్ణయం అయితే సరే. ఒకసారి వెళ్ళిపొమ్మన్నా మళ్ళీ నీ ముందుకే వచ్చినందుకు క్షమించు."

తలుపులు తెరుచుకుని బయటికి వెళ్ళిపోయాడు.

• • •

పసివాడులా గుండెజారినట్లు కూల బడింది వసుమతి.

హఠాత్తుగా దుఃఖం పొంగుకొచ్చింది. పెద్ద పెట్టున ఏడవసాగింది.

"భారవీ!. . . భారవీ!. . . రవీ! నా రవీ!" వెక్కిళ్ళ మధ్య అస్పష్టంగా తనలో తనే ఏదో మాట్లాడుకో సాగింది.

పదేళ్ళలో మనసుపై ఎన్ని మత్తి దెబ్బలు, సమ్మెట పోట్లు తగిలినా, కన్నీరు పెట్టి ఎరగదు. ఇన్నాళ్ళుగా ఘనీభవించిన శోకం ఈ రోజు ఆవిరై పోయి కన్నీరుగా బయటికి వచ్చినట్లు మనసారా ఏడు స్తోంది.

"నాకు ఎవరి ఆదరణా అక్కర్లే దన్నాను కాని, నీ అభిమానం కావాలి, రవీ! కావాలి. నా మీద కోపంతో వెళ్ళి పోయావు గదూ! ఇంతేనా నన్నర్థం చేసుకున్నది? 'మన ప్రేమ అసఫలం కాద'నీ, 'నేను నీ కోసమే నా'నీ మరొక్క మారు చెప్పి ఉండకూడదూ? అంతలోనే కోపగించుకుని వెళ్ళిపోవాలా?

ఎంత నిష్ఠుర ప్రేమికుడివి, రవీ? వెతుక్కొని వద్దామంటే నీ అడ్రెసయినా నా వద్ద లేకుండా చేశావు. నువ్వు మళ్ళీ రావు. నేను రాలేను.

తీరా వచ్చినప్పుడేమో వెళ్ళిపొమ్మ న్నాను కాని, ఇప్పుడు నేను రమ్మన్నా ఆ పిలుపు నీ కందుతుందా?"

ఏడుస్తూనే తన బట్టలన్నీ ఏరి సూట్ కేసులో సర్దుకుంది.

గదిలోని వస్తువులు సర్దేసి, లోపలి తలుపు తాళం వేసి, సూట్‌కేసు చేతి లోనికి తీసుకుని బయటికి రాబోతూ తలెత్తి చూసింది.

"రవీ!" చేతిలోని సూట్‌కేసు జారి పోయింది.

"ఎక్కడికి, వసూ, బయలుదేరావు?"

"నన్ను క్షమించు, రవీ! నిన్ను నొప్పించాను" వసుమతి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"లేదు, వసూ! నువ్వే నన్ను క్షమిం చాలి. నువ్వేడుస్తుంటే బయట నిలబడి కిటికీ లోనుండి చూస్తూకూడా లోపలికి వచ్చి ఓదార్చనందుకు."

"బయటే నిలబడి ఉన్నావా, ఇంత సేపూ?" తన కళ్ళలో ఆశ్చర్యం మెరిసింది.

"ఇలాంటి దేదో జరుగుతుందని ఊహించాను."

"ఎలా?"

"నీ మనసు నాకు తెలుసు. నేను నీకు కావాలని నువ్వు అడ్రెస్ ఇవ్వనప్పుడే తెలిసింది. 'ఎవరి అభిమానమూ అక్కర్లే పోవటం', 'మీ వాళ్ళను హీనంగా ట్రీట్ చేయటం' వగైరా అన్నీ నా నిజాయితీని పరీక్షించేందుకు నువ్వు వాడిన బాణాలు. ఆ మాటలు విని నీ మీద అభిప్రాయాన్ని మార్చుకుని పారిపోయా ననుకున్నావు. అవునా?"

"పారిపోవనే నమ్మకం ఉన్నా, ఎందుకో దుఃఖం ఆపుకోలేకపోయాను."

"నీలో పేరుకుపోయిన ఆ దుఃఖం పైకి రావాలనే అలా వెళ్ళిపోయాను. ఇక కన్నీళ్ళు పెట్టుకోకు."

దగ్గరగా వచ్చి అతని భుజాలపై తల ఆనించింది. అతను నడుము చుట్టూ చేతులు వేసి దగ్గిరికి తీసుకున్నాడు.

ఇద్దరూ వరండాలోకి వచ్చారు.

దూరాన నుండి తరలి వస్తున్న మబ్బుల గుంపులకు గాలిలో లేచిన మట్టి వాసన స్వాగతం పలికింది.

"వాన వచ్చేలా ఉంది" అన్నాడు భారవి, ఆ సుగంధాన్ని ఆఘ్రాణిస్తూ.

"ఎండా కాలం ముగిసి పోయినట్లే ఇక" అంది వసుమతి సంతోషంగా.

అప్పుడే గాలి వాటుకి అటు వీచిన తొలకరి జల్లులు వారిని తాకాయి. ✽



ముగ్గు ముచ్చట్లు      చిత్రం— పి. భాస్కర్ [భీమవరం]